పత్రపుష్పము

నిమిత్త టీచర్లు మరియు బ్రాహ్మణ కులభూషణ సోదరీ సోదరులకు మధుర స్మృతిపత్రము (13-5-17)

ప్రాణప్రియులు, అవ్యక్తమూర్తులు, మాతాపితలు అయిన బాప్‌దాదాకు అతి అల్లారు ముద్దు పిల్లలు, సదా స్వఉన్నతి మరియు విశ్వ క్యణ సేవలో తత్పరులై, పవిత్రతతో కూడిన శ్రేష్ఠ స్థితిద్వారా సుఖశాంతుల అనుభవమును చేసే మరియు చేయించే నిమిత్త టీచరు అక్కయ్యలు మరియు దేశ విదేశములలోని బ్రాహ్మణ కుల భూషణ సోదరీ సోదరులు ఈశ్వరీయ స్నేహ సంపన్నమైన మధుర స్మృతిని స్వీకరించండి.

పిదప సమాచారమేమనగా – సూక్ష్మముగా ప్రియమైన, మధురమైన బాప్‌దాదాయొక్క అవ్యక్త పాలనను అనుభవము చేస్తూ మీరందరూ ఎగిరే కళలో ఎగురుతూ ఉండి ఉండివచ్చు. ఈసారి వార్షిక మీటింగ్‌లో స్వ–ఉన్నతి మరియు విశ్వ సేవల గురించి చాలా మంచి మంచి ప్లాన్స్ తయారుచెయ్యబడ్డాయి, ఆ బులెటిన్ మీవద్దకు చేరుకుంటుంది.

నా బాబా ఎటువంటివారు అన్నదానిని మొత్తము విశ్వము చూడాలి మరియు అనుభవము చెయ్యాలి అన్నదే సూక్ష్మంగా నాకున్న భావన. నా బాబా ఇటువంటివారు అన్నదానిని మన ముఖముద్వారా, మన ప్రేమపూరిత వ్యవహారముద్వారా, సత్యత–స్వచ్ఛతలద్వారానే అందరూ మంచిగా గమనిస్తారు. మనందరి హృదయాలలో, ముఖము–మాటలలో బాబా–బాబా అన్న మాట ఎలా నిండిపోయి ఉందో, అలా ప్రతి ఒక్కరి హృదయమునుండి "మేరా బాబా, మీఠా బాబా" అన్నది వెలువడాలి. చూడండి, అవ్యక్తమైన తరువాతకూడా నా బాబా ఎంతో మంచి–మంచి అనుభవాలను చేయిస్తూ ఉన్నారు. నాకైతే, నేను ఎక్కడ చూస్తే అక్కడ నీవే నీవే, నీవే కనిపిస్తావు. మీఠా బాబా మనందరినీ మూడు లోకాలకు యజమానులుగా తయారుచేసారు. ఎప్పుడు కావాలంటే అప్పుడు సాకారములో ఉండాలి, ఎప్పుడు కావాలంటే అప్పుడు సూక్ష్మవతనము, మూలవతనములకు వెళ్ళిపోవాలి, నిమిత్తమాత్రము ఇక్కడ ఉన్నాము. ఇక్కడ కూడా ఏ విషయములోనూ లోటు లేదు, కానీ వీటిపై మనకు ఎటువంటి అభిమానము లేదు కనుక మనము భాగ్యవంతులము, సదా సంతోషము. సత్యత, స్వచ్ఛత, నిరాడంబరత – ఈ మూడింటిని బాబా మనలో ఎలా అలంకరింపచేసారంటే వాటిమూలంగా మనము సదా సంతోషము. ఎక్కడ ఉన్నాగానీ అందరూ నా వలన సంతోషపడాలి, ఆనందపడాలి అన్న లక్ష్యమే నాకు ఉంటుంది, అంతే. బాబా జ్ఞానము కేవలము చెప్పేందుకు లేక వినేందుకొరకే కాదు, జీవితములోకి తీసుకువచ్చేందుకే అది ఉంది.

మధురమైన బాబా డ్రామా జ్ఞానమును ఇచ్చి ఎంతటి వివేకవంతులుగా తయారుచేసారంటే దాని వలన ఎటువంటి వ్యర్థ ఆలోచనలు రానే రావు. ఫ్రీ అయిపొయ్యాము. మనకు వేరే ఎటువంటి కోరికలు లేవు, మమత లేదు. మోహజాలము కూడా లేదు, ఈగో, అటాచ్‌మెంట్ (అహంకారము, మోహము) అనే ఈ రెండు విషయాలనుండి ఫ్రీ అయిపొయ్యాము. బాబా ఏ కార్యము చేయించేది ఉందో లేక డ్రామాలో ఏది తయారైయుందో, అది జరిగే తీరుతుంది. నేను ఎలా చేసేది లేక నేను ఈ పని చెయ్యాలి! ఇటువంటి భాషనుండి కూడా ముక్తులైపొయ్యాము.

మధురమైన బాబాయొక్క సకాష్, సత్యత మరియు ప్రేమలతో కూడిన సూక్ష్మ వైబ్రేషన్‌లు నడిపిస్తున్నాయి. వారి సంతానముగా అయినట్లయితే మాయనుండి రక్షింపబడినట్లు. ఇప్పుడు ఇంటికి వెళ్ళాలి, అందరమూ ఎగిరి వెళ్తాము అని ఇప్పుడు కేవలము ఈ స్మృతే ఉంటుంది. ఈ సమమయు వస్తుంది – ఇక్కడ వినాశనమవుతుంది, మనము బాబా ఇంటికి వెళ్ళిపోతాము, భగవంతుని వద్ద ఈ ప్లాన్ ఉంది. మీరు కేవలము ఎవర్‌రెడీగా ఉండండి, వినాశనమునకు ఏర్పాట్లు జరుగుతూ ఉన్నాయి అని బాబా మనతో అంటారు. ఇప్పుడు మనము సత్యయుగ సంస్కారాలను తయారుచేసుకుంటున్నాము. అందరూ తమ తమ భాగ్యమును చాలా చాలా మంచిగా తయారుచేసుకోవాలి అని అందరిపట్ల ఇదే శుభచింతన ఉంది. వేరే ఏ విషయము గురించిన చింత లేదు, దిగులు లేదు. బాబా సంతోషమనే దివ్యౌషధాన్ని తినిపించారు. సదా సంతోషంగా ఉండాలి మరియు రాబోయే ప్రపంచమును గురించి అందరికీ శుభవార్తను వినిపించాలి. చెప్పండి, ఈ సేవనే చేస్తున్నారు కదా! బాబా ఎలా నడిపించారో అలా నడవడంలోనే మనకు సంతోషము ఉంది. సంతోషకరమైన సమాచారాన్ని వినిపించటము తప్ప మరేదీ రానే రాదు. ఇకపోతే, మన మధురమైన గుల్జార్‌దాదీ ఆరోగ్యము మంచిగా ఉంది, ఇప్పుడు ముంబైలోని పార్లా సెంటర్‌లో ఉన్నారు. అందరికీ చాలా–చాలా ప్రియస్మృతులను ఇచ్చారు. అచ్ఛా!

అందరికీ చాలా చాలా ప్రియస్మృతులు

ఈశ్వరీయ సేవలో జానకిదాది.

## "సదా దిల్‌ఖుష్ మిఠాయిని తినండి మరియు అతీంద్రియ సుఖపు అనుభవమును చెయ్యండి, సుఖాన్ని ఇవ్వండి, సుఖాన్ని తీసుకోండి."

1. దేవతల సంతోషము మరియు బ్రాహ్మణుల సంతోషములో కూడా తేడా ఉంది. బ్రాహ్మణ జీవితములోని ఈ పరమాత్మ సంతోషము, అతీంద్రియ సుఖపు అనుభూతి దేవతల జీవితములో కూడా ఉండవు కనుక ఎంత కావాలంటే అంతగా ఈ సంతోషాన్ని అనుభవించండి. ఈరోజు సంతోషమనే పండుగను జరుపుకునే రోజు అని ప్రతిరోజూ భావించండి. ఇప్పుడు ఎగిరే కళ ఉంది, తరువాత అయితే ఎంత పొందారో అంత తింటూ ఉంటారు. కనుక మేము దిల్‌ఖుష్ మిఠాయిని తినేవారము మరియు తినిపించేవారము అన్న ఈ స్మృతిలోనే ఉండండి ఎందుకంటే ఎంతగా ఇస్తుంటారో అంతగా పెరుగుతూ పోతుంది.

2. సదా అతీంద్రియ సుఖములో ఉండేవారి వద్దకు దుఃఖముయొక్క అంశ కూడా రాజాలదు, అది అసంభవము. నాకైతే దుఃఖము కలగదు కానీ ఇతరులు దుఃఖాన్ని ఇస్తుంటే ఏం చెయ్యాలి అని చాలామంది అంటారు. ఇతరులు ఇస్తున్నారు కానీ మీరెందుకు తీసుకుంటారు? ఇచ్చేవాళ్ళు ఇస్తారు, వారి వద్ద ఉన్నదే దుఃఖము కానీ మీరు తీసుకోవద్దు. మీ స్లోగన్ – "సుఖాన్ని ఇవ్వండి, సుఖాన్ని తీసుకోండి. దుఃఖాన్ని ఇవ్వకండి, దుఃఖాన్ని తీసుకోకండి". కానీ పొరపాటున ఇస్తారు కనుక కాస్త దుఃఖపు అల వస్తుంది. ఎవరైనా దుఃఖాన్ని ఇచ్చినా మీరు దానిని పరివర్తన చేసి వారికి సుఖాన్ని ఇవ్వండి, వారిని కూడా సుఖవంతులుగా తయారుచెయ్యండి. సుఖదాత పిల్లలు మీరు, సుఖాన్ని ఇవ్వటము మరియు సుఖంగా ఉండటము – ఇదే మీ పని.

3. సంగమయుగపు శ్రేష్ఠ ప్రాప్తి అయిన అతీంద్రియ సుఖములో సదా ఊగుతూ ఉండండి. ఈ సుఖమే అన్నింటికన్నా పెద్ద అలౌకికమైన అవినాశీ ఊయల. అల్లారు ముద్దు పిల్లలను ఊయలలో వేసి ఊపుతారు, అలా సంగమయుగ బ్రాహ్మణులైన మీ ఊయల అతీంద్రియ సుఖపు ఊయల, కనుక ఈ ఊయలలో సదా ఊగుతూ ఉండండి. ఎప్పుడు కూడా దేహ-అభిమానమనే నేలపై కాళ్ళు పెట్టవద్దు.

4. ఈ మరుజీవా జన్మ ఉన్నదే ప్రత్యక్ష ఫలమును తినేందుకు. చేసారు, ప్రాప్తిని పొందారు అన్నట్లుగా ఉంటుంది. ఇప్పుడు కష్టపడే అవసరము లేదు, ఫలాన్ని తినే సమయము. అతీంద్రియ సుఖముతో కూడిన జీవితములో ఉండే సమయము కనుక అతీంద్రియ సుఖపు ఊయలలో సదా ఊగేవారు కదా! ఎవరైతే ఇప్పుడు సదా ఈ ఊయలలో ఊగుతూ ఉంటారో వారే శ్రీకృష్ణునితో కలిసి ఊగుతారు.

5. సదా మీ ఫరిస్తాతనపు సీట్‌పై సెట్ అయ్యి ఉన్నట్లయితే అతీంద్రియ సుఖపు ఊయలలో ఊగుతూ ఉంటారు. ఇందుకొరకు సహజమైన ఒకే విషయమును గుర్తుంచుకోవాలి – మేము బాబావారిమి మరియు బాబా మావారు. ఈ ఒక్క విషయములోనే అన్నీ ఇమిడి ఉన్నాయి. ఇది బీజము. బీజాన్ని పట్టుకున్నట్లయితే సహజమౌతుంది కదా. వృక్షము విస్తారము, దానిని పట్టుకోవటము కష్టమవుతుంది. కనుక ఈ ఒక్క విషయాన్ని గుర్తు పెట్టుకోండి.

6. మొత్తము విశ్వములో బాబా ఎంత కొద్దిమంది ఆత్మలను ఎన్నుకున్నారు, వారిలో మనము శ్రేష్ఠ ఆత్మలము. అతీంద్రియ సుఖపు అనుభవము అవ్వాలి అన్న సంకల్పము చెయ్యటంతోనే అతీంద్రియ సుఖపు అనుభవము అవుతుందా లేక కేవలము విన్నారా? ప్రాక్టికల్ అనుభవము ఉందా లేక కేవలము జ్ఞానము మాత్రమే ఉందా? ఎందుకంటే జ్ఞానము అనగా తెలుసుకోవటము, వివేకము. కనుక వివేకము ఆధారముతో సదా అతీంద్రియ సుఖపు ఊయలలో ఊగుతూ ఉండండి.

7. నేటి మానవుడు అనేకరకాలైన మంటలలో మండుతూ ఉన్నాడు, కానీ పిల్లలైన మీరు శీతలమైన సాగర తీరంలో ఉన్నారు, అక్కడ మీరు సాగరుని శీతల అలలు, అతీంద్రియ సుఖశాంతుల ప్రాప్తులలో మునిగి ఉంటారు. అణుబాంబులు లేక అనేక రకాలైన బాంబుల అగ్నిజ్వాలల మూలంగా లోకులు చాలా గాభరాచెందుతున్నారు, అవైతే కేవలము క్షణాల విషయము కానీ ఈరోజుల్లో ఉన్న అనేకరకాలైన దుఃఖాలు, చింతలు, సమస్యలనే రకరకాల దెబ్బలేవైతే ఆత్మలకు కలుగుతున్నాయో ఆ అగ్ని జీవించి ఉన్నప్పుడే మండించే అనుభవమును చేయిస్తున్నాయి. బ్రతికిలేరూ, చనిపోయిలేరు అన్నట్లుగా ఉంటుంది. వదలలేరు, చేసుకోలేరు. మీరైతే అటువంటి జీవితమునుండి బయటపడి శ్రేష్ఠ జీవితములోకి వచ్చేసారు కనుక సదా అతీంద్రియ సుఖములో మునిగిపోయి ఉండండి మరియు ఇతరులకు కూడా అటువంటి అనుభూతిని చేయించే లక్ష్యమును పెట్టుకోండి. ఇందుకొరకు ఇంటింటిలో, వీధివీధిలో జ్ఞాన స్థానాలు ఉండాలి. ఇవ్వటంలో ఎల్లప్పుడు సాగరుని సమానంగా సంపన్నంగా అవ్వండి.

8. పుణ్య ఆత్మలుగా అయ్యి ఎల్లప్పుడు మీ ప్రతి మాటద్వారా ఇతరులకు సంతోషములో, బాబా స్నేహములో, అతీంద్రియ

సుఖములో ఆత్మిక ఆనందమయ జీవితపు అనుభవమును చేయిస్తూ వెళ్ళండి. ప్రతి మాటద్వారా సంతోషమనే ఔషధాన్ని తినిపించండి. మీ ప్రతి కర్మ సర్వాత్మలకు సదా సహయోగపు ప్రాప్తిని చేయించేదిగా ఉండాలి. ఈ పుణ్య ఆత్మల కర్మలను చూస్తుంటే సదా ముందుకు ఎగిరి వెళ్ళే సహయోగపు ప్రాప్తి కలుగుతూ ఉంది అని ప్రతి ఆత్మ మీ కర్మలద్వారా అనుభవము చెయ్యాలి.

9. మురళి రాగముద్వారా అనగా మురళి వాయిద్యము మరియు మురళీలోని రహస్యములద్వారా మురళీధరుడైన తండ్రితో అనేక అనుభవాలను మీలో నింపుకోండి. ఒక్కోసారి మూలవతనము, ఒక్కోసారి సూక్ష్మవతనములోకి వెళ్ళిపోండి, ఒక్కోసారి మీ రాజ్యములోకి వెళ్ళండి. ఒక్కోసారి లైట్‌హౌస్, మైట్‌హౌస్‌లుగా అయ్యి ఈ దుఃఖ-అశాంత ప్రపంచములోని ఆత్మలకు సుఖశాంతుల కిరణాలను ఇవ్వండి. ప్రతిరోజు మూడు లోకాల షికారును చెయ్యండి. మురళిని విని అతీంద్రియ సుఖపు ఊయలలో ఊగుతూ ఉండండి. మురళీధరుని మురళీరాగముద్వారా అవినాశీ ఆశీర్వాదాలనే ఔషధం లభించటంతోనే తనువు ఆరోగ్యంగా, మనసు ఆరోగ్యంగా అయిపోతాయి. ఆనందంలో మునిగిపోయి చింత లేని రాజులుగా అవుతారు. నిశ్చింతపురానికి చక్రవర్తులౌతారు. స్వరాజ్య అధికారులుగా అవుతారు.

10. పిల్లలైన మీరు సదా ఈశ్వరీయ పాలనలో పాలింపబడేవారు, సంతోషపు ఊయలలో, ఆతీంద్రియ సుఖపు ఊయలలో ఊగేవారు. వినాశీ సంపన్నులుగా కాక అవినాశీ సంపన్నులుగా అయ్యేవారు. రత్నఖచిత కిరీటము లేకున్నాగానీ బాబాయొక్క శిరో కిరీటాలు. రత్నఖచితమైన అలంకారాలు లేకున్నా జ్ఞాన-గుణాలనే రత్నాల అలంకారముతో సదా అలంకరించబడియున్నారు. వినాశనమైన, అతి పెద్దదైన సర్వ శ్రేష్ఠమైన వజ్రమైనాగానీ, చాలా విలువైనదిగానీ జ్ఞానరత్నాలు, గుణరత్నాల ముందు దానికి ఏం విలువ ఉంది! ఈ రత్నాల ముందు అది రాయితో సమానమైనది ఎందుకంటే వినాశనమైనది కదా! 9 లక్షల హారముకంటే కూడా మీరు స్వయం బాబా మెడలోని హారంగా అయిపొయ్యారు. ప్రభువు మెడలోని హారము ముందు 9 లక్షలు అనండి లేక 9 పదమాలనండి లేక లెక్కలేనన్ని పదమాల విలువైన హారము కూడా లెక్కలేనట్లు.

11. పిల్లలైన మీరు ఇప్పుడు బ్రహ్మా భోజనాన్ని తింటున్నారు, దీని ముందు 36 రకాలతో కూడిన భోజనము కూడా లెక్కలేనట్లు ఎందుకంటే డైరెక్ట్ బాప్‌దాదాకు భోగ్‌ను నివేదించి ఆ భోజనాన్ని పరమాత్మ ప్రసాదంగా తయారుచేస్తారు. ఇప్పుడు ఈ అంతిమజన్మలో కూడా భక్త ఆత్మలు ప్రసాదానికి ఎంత విలువనిస్తారు! మీరు సాధారణ భోజనాన్ని తినరు, ప్రభు ప్రసాదాన్ని తింటున్నారు, ఇందులోని ఒక్కొక్క మెతుకుకూడా పదమాలకంటేకూడా శ్రేష్ఠమైనది. ఇటువంటి సర్వ శ్రేష్ఠ ఆత్మలు మీరు. ఈ సంతోషములో సదా అతీంద్రియ సుఖపు అనుభవమును చేస్తూ ఉండండి.

12. సంగమయుగము ఉన్నదే ఒకటి పదమాలరెట్లుగా జమ చేసుకునే యుగంగా, తనువును సేవలో పెట్టండి మరియు 21 జన్మలకొరకు సంపూర్ణ నిరోగీ తనువును ప్రాప్తి చేసుకోండి. ఎంతటి బలహీనమైన తనువు ఉన్నాగానీ, రోగులుగా ఉన్నాగానీ వాచ-కర్మణల సేవలను చెయ్యలేకపోయినా మనసాసేవనైతే అంతిమ క్షణము వరకుకూడా చేస్తూ ఉండగలరు. మీ అతీంద్రియ సుఖశాంతుల శక్తిని ముఖముద్వారా, నయనాలద్వారా చూపించగలరు, మీ సంపర్కములోని వారు వీటిని చూసి వీరైతే అద్భుతమైన పేషెంట్ అని అంటారు. పేషెంట్‌ను చూసి డాక్టర్లు కూడా హర్షితులైపోతారు.

13. సంగమయుగ విశేషత - అతీంద్రియ సుఖములో ఊగటము, సదా సంతోషముతో నాట్యము చెయ్యటము. కానీ ఆత్మ ఎప్పుడైతే ఏ విధమైనటువంటి బంధనాలలో బంధింపబడకుండా ఉంటుందో అప్పుడే ఇలా చెయ్యగలరు. కనుక ఇలా చెక్ చేసుకోండి - వ్యర్థ సంకల్పాలుగానీ, ఈర్ష్యాద్వేషాలుగానీ, నిర్లక్ష్యముగానీ, సోమరితనముగానీ.... ఇలాంటి ఏ సంకల్పాలైనా బంధనాలలో బంధించటం లేదు కదా? ఇవన్నీ మనసా బంధనాల గుర్తులు, వీటిమూలంగా అనుభూతి చెందే శక్తి సమాప్తమైపోతుంది. ఎప్పుడైతే ఈ సూక్ష్మ బంధనాలు సమాప్తమైపోతాయో అప్పుడు ఆంతరిక సంతోషమును సదా కాలముకొరకు అనుభవము చెయ్యగలరు.

14. ఈ ఈశ్వరీయ జ్ఞానమును ఇవ్వటమే సత్యమైన సేవ. సేవకు ఎల్లప్పుడూ మేవ(సేవకు ప్రత్యక్ష ఫలము) లభిస్తుంది. 'సేవ చేసినట్లయితే మేవ లభిస్తుంది' అన్న సామెత ఉంది కదా! కనుక ఈశ్వరీయ సేవ చెయ్యటంద్వారా అతీంద్రియ సుఖముయొక్క మేవ లభిస్తుంది, శక్తుల మేవ లభిస్తుంది, సంతోషపు మేవ లభిస్తుంది. బ్రాహ్మణులైన మీరు తప్ప ఇతరులెవ్వరూ ఈ ఫలానికి అధికారులుగా అవ్వజాలరు.

15. సదా అతీంద్రియ సుఖమును మరియు సంతోషముతో కూడిన సంపన్న శాంత స్థితిని అనుభవము చేసుకునేందుకు గతానికి లేక వర్తమానమునకు చెందిన ఎటువంటి భారమూ ఉండకూడదు. ఈ భారము కిందకు తీసుకువస్తుంది కనుక డబల్ లైట్‌గా అవ్వండి. బాప్‌దాదాయొక్క ఆజ్ఞాకారులుగా అయ్యే విశేష ఆశీర్వాదాలనే లిఫ్ట్‌యొక్క ప్రాప్తిని అనుభూతి చెయ్యండి.